Regd. No. HNb. 18 12 పేజీలు 75 పైసలు 8-10-1982 శుక్రవారం

ఇంద్రధనస్సు రంగుల్లో
వన్నెచిన్నెల వస్త్రాలున్నాయి
ఒకసారి విచ్చేయండి
VIMAL
అథరైజ్డ్ షో రూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి- నెల్లూరు-1

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 40

SUGUNA సుగుణా
మోటార్లు, పంపుసెట్లు
మోనోబ్లాకులు, పిస్టను పంపులు
జెట్ పంపులు లభించును.
Phone: 5189 Res. 5152
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మసీదారుపేట రోడ్డు-నెల్లూరు-1.

# అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్‌లోనే?

ఎన్నికలొస్తున్నాయ్! ఎన్నికల వాతావరణం రాజకీయపార్టీలలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. ఎన్నికలు ఫిబ్రవరిలో ఎలాగూ రావలసివుంది. అయితే

## హైదరాబాదు లేఖ

డిసెంబరు ఆఖరులోనేవచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముందుగా ఎన్నికలు జరిపే నిమిత్తమే రాష్ట్రప్రముఖులు పదిమందిని కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం ఢిల్లీకి పిలిపించింది. వీరందరూ ఈనెల 9

కాంగ్రెస్ (ఐ) కేంద్రనాయకత్వం చింతిస్తున్నట్లు చెబుతున్నారు. మేలో ఎన్నికలు మంచిదికాదని, ఎన్. టి. ఆర్. ను చూసి బెదరిపోయినట్లు హేళనచేస్తారని ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి అయిన భవనం వెంకట్రామ్ వాదించారు. కనీసం 1983 ఫిబ్రవరివరకయినా ముఖ్యమంత్రిగా కొనసాగుదామన్న కాంక్షతోయంలోవున్న వెంకట్రామ్ తనకు ఆరునెలలు వ్యవధి ఇస్తే తిమ్మిని బొమ్మి చేస్తానునిచెప్పి అప్పుడు ఎన్నికలు జరగకుండా తంటాలు పడ్డాడు. నాయకత్వం మార్పు జరగటో

రెడ్డి, పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు పి. దాసు, మాజీముఖ్యమంత్రులు కాసు బ్రహ్మానంద రెడ్డి, టి. అంజయ్య, భవనం వెంకట్రామ్, మంత్రులు జనార్ధనరెడ్డి, కోన ప్రభాకరరావు, ఎం. జె అజీజ్, మాజీ మంత్రులు డి. వెంకటస్వామి, ఎం. బాగారెడ్డి. వీరంతా 9 తేదీనాటికి ఢిల్లీలో వుంటారు.

అయితే, ఇందులో అంజయ్య లేరు. తాము 9 తేదిన ఢిల్లీ పోతామని ఆయన మొరాయిస్తున్నాడు. జనార్ధనరెడ్డి, వెంకట్రామ్‌తోసహా అందరికీ నేరుగా ఢిల్లీనుంచి ఆహ్వానాలు అందగా, తనకు మాత్రం దాసుద్వారా ఆహ్వానంఅందటం

## సమష్టి బాధ్యత ఏర్పాటుకే నాయకులకు ఢిల్లీ పిలుపు!

తేదీకి ఢిల్లీ చేరుకుంటారు. 9, 10 తేదీలలో కాంగ్రెస్ (ఐ) కార్యవర్గ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటకరాష్ట్రాలఅసెంబ్లీఎన్నికల తేదీలు పరిశీలించి ప్రధానంగా చర్చ జరుగుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర నాయకుల అభిప్రాయాలనుకూడా తీసుకుంటారు. పోయిన మేనెలలోనే అసెంబ్లీ ఎన్నికలు జరపకపోవడం తప్పయిందని

తుండగా, ఎలాగయినా దానిని తప్పించడానికి, రెండునెలలు ముందుగానే, డిసెంబరులోనే ఎన్నికలు జరపడం మంచిదని ప్లేటుఫిరాయించాడు.

మంత్రివర్గ నిర్మాణంపై అసంతృప్తి చెందిన వివిధవర్గాలు విజయభాస్కర రెడ్డిపై కత్తులు నూరుతుండగా, ఢిల్లీనుంచి పదిమంది ప్రముఖులకు పిలుపువచ్చింది. వీరు ముఖ్యమంత్రి కె. విజయభాస్కర

అవమానంగా అంజయ్య భావిస్తున్నట్లు తెలిసింది. ఆయన వెంటనే బంజారా హిల్స్‌లోని తన అతిథిగృహంలో మాజీ

—కొరవ 12 పేజీలో

## 14తేది నెల్లూరుకు రాజీవ్‌రాక



ప్రధాని ఇందిరాగాంధీ కుమారుడు, యువనాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీ మన రాష్ట్రంలో రేపు 13, 14 తేదులలో పర్యటిస్తున్నాడు. ఆయన కార్యక్రమంలో మొదలు నెల్లూరులేదు. ఇప్పుడు చేర్చబడింది. ఆయన 14తేది మధ్యాహ్నం 3 - 4 గంటలమధ్య నెల్లూరుకు వస్తారు; బహిరంగసభలో ప్రసంగిస్తారు. జిల్లాలోని ఇందిరా కాంగ్రెస్ వాదులందరూ ఏకమై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజీవేకాదు, ప్రధానిఇందిరాగాంధీ కూడా ఈ నెలాఖరులో రాష్ట్రంలో రెండురోజులు పర్యటిస్తున్నదట. అంతేకాదు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని పరిశీలించడానికి పార్లమెంటు సభ్యుల బృందం ఒకటి ప్రస్తుతం రహస్యపర్యటనలో వున్నది.

ఇవన్నీ డిసెంబరులో ఎన్నికలు జరగడానికి సూచనలని రాజకీయ వాదుల ఊహ.



## అర్జునరావుకు తగిన బాధ్యత

ప్రస్తుతం విశాఖపట్నం కలెక్టరుగా వున్న శ్రీ సి అర్జునరావును 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం కమీషనర్‌గా నియమించారని హైదరాబాదువార్త. సముచితమైన బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అభినందనీయుడు.

నెల్లూరు కలెక్టరుగా మొదటి ఇరవై అంశాలకార్యక్రమం అమలుజరిపి అద్భుత ఫలితాలుచూపించారు అర్జునరావు. 1978 ఎన్నికలలో జిల్లాలో ఇం.కాం. అఖండ విజయానికి అర్జునరావు కృషే కారణమని అనాడు అనుకోవడం జరిగింది. రెండేళ్లలో 800 జాయింట్ ఫార్మింగ్ సొసైటీ

—కొరవ 7 వ పేజీలో

భవన నిర్మాణ భద్రతకు
రాశి
సిమెంటు
- అథరైజ్డు స్టాకిస్టు -
దేవరాయ ఏజెన్సీస్
పొగతోట - నెల్లూరు.
ఫోన్ : 4343

DR. SARVEPALLI RADHAKRISHNAN
College of Commerce
Jawaharlal Nehru Road, (opp: V.R College)
NELLORE - 524003.
Coaching for SBI/BSRB from 15-10-1982
PROBATIONARY OFFICERS
(800 Advertised and 900 Expected)
Enrollment of Candidates Started from 5-10-1982
PINAKINI GRAMEENA BANK
(Field Supervisors and Officers)
Starting institutional coaching and Postal Coaching for
M A
(Political Science, Public Administration, Sociology, Economics and History)
Reserve your seat immediately.
P. KRISHNA MURTHY,
M. COM., I. C. W. A. I. (INTER)
Director of Studies
గమనిక : కర్నాల వీధిలో వుంటుండిన ఈ కాలేజి యిప్పుడు అమరాగ్ హొటల్ దగ్గరవున్న ఒకపెద్దభవనమునకు మార్చబడినదని గమనించ ప్రార్థన.

# జిల్లాలో వ్యవసాయశాఖ ఇంత మొద్దు బారిందా?

ఐ. ఇ. టి వరిరకం 6187 ను గూర్చి 17-9-82 తేది సంచికలో వ్రాస్తూ, కవూరు తాలూకా పడమటిపాలెం రైతు శ్రీ ఎం. మాధవరెడ్డి ఈ రకాన్ని ఎడగారులో సాగుచేస్తే పైరు బ్రహ్మాండంగా వుంది వెన్ను తీయడం మరచిపోయిందని వ్రాశాము. అది పొరపాటు. అప్పటికి అది వెన్నుతీయనిమాట నిజమే, కాని ఇప్పుడు వెన్నుతీసివుంది; పైరు, వెన్ను కూడా బ్రహ్మాండంగా వున్నాయని ఆ రైతు చెప్తున్నాడు. ఒక ఎకరా సాగు చేసి వున్నాడట; మూడు పుట్లకు పైగా పండవచ్చునని ఆశతో ఆశిస్తున్నాడు.

ఆ రైతు 16-8-82 తేది నారు పోశాడట: ఒక పదిహేను రోజులకు కోతకు రావచ్చునట. అంటే సుమారు 150 రోజులకు కోతకు వస్తుందన్నమాట; అంటే రాదాపు మొలగొలకులు తీసుకున్నన్ని రోజులు తీసుకుంటున్నదన్నమాట-

విచిత్రమేమిటంటే ఈ రకాన్ని మినికిట్లో మొలగొలకు బదులు సాగుచేస్తే సరిగ్గా 90 (తొంబై) రోజులకే కోతకు వచ్చింది, పైరు ఎదగలేదు: పెద్దగా గంట కట్టలేదు; మంచు విపరీతంగా వున్నందువల్ల పల్లనొక్కపోయింది. అయినా ఎకరాకు సుమారు ఒకటిన్నర పుట్లు (పది మూడు క్వింటాళ్లు) పండించి, అవిత్తనాన్ని తీసుకపోయి ఈ పడమటిపాలెం రైతు రమాధరరెడ్డి ఎడగారులో సాగు చేశాడు. ఒక అదనులో 90 రోజులకే పంటకు వచ్చేదేమిటి? ఇంకొక సీజన్లో 150 రోజులకు పంటకు వచ్చేదేమిటి? సీజనుకు సీజనుకు తేడా వుంటుంది. ఆ తేడా ఎక్కువగా అయితే వారం రోజులు వుండవచ్చు. కాని అరవై రోజుల తేడా అనేది అసాధారణమైన విషయం. వ్యవసాయ శాస్త్రజ్ఞులు, పరిశోధకులు తేల్చి చెప్పవలసిన విషయం ఇది. ఇక్కడ ఒక సంగతి చెప్పవలసివుంది. మొదట మినికిట్లో సాగుచేసినప్పుడు వారు ముదిరింది; 40 రోజుల నారు వేయవలసివచ్చింది. ఎడగారులో రమాధరరెడ్డి 27 రోజులకే నాటాడట. నారు ముదురు చేతవల్ల దిగుబడిలో తేడా వుండవచ్చు. కాని పంటకాలంలో ఇంత వ్యత్యాసమేమిటి?

> ఐ. ఇ. టి.
> 6187
> వరిరకం
> రబీలో
> 90 రోజులకు
> పండింది-
> ఎడగారులో
> 150 రోజులు
> పడుతోంది-
> ఎందువల్ల?

ఈ రకాన్ని గూర్చి ఎన్నిసార్లు వ్రాసినా, ఎంత మొత్తుకున్నా జిల్లాలోని వ్యవసాయ శాఖాధికార్లు పట్టించుకోవడమే లేదు; నాటివరకు మాటమాత్రమేలేదు. సాధారణ రైతులో వుండే శాస్త్రీయ జిజ్ఞాస, పరిశోధనా దృష్టి వీరిలో కలికానికి కూడా లేవు. జిల్లాలో వ్యవసాయ శాఖ ఇంత మొద్దుబారిపోయిందా? ఇంతగా వృత్తి జ్ఞానం లేకుండాపోయిందా? ఒక కొత్త వరి రకానికి సంబంధించిన రైతు ధర్మ సందేహాన్ని తీర్చలేని, తీర్చడానికి ప్రయత్నం చేయని వ్యవసాయ శాఖ ఎందుకు?

—కొరకు 10 వ పేజీలో

# దేశి కవితలో పాడిన ఆంధ్రమహాభారతం- పల్నాటి వీరచరిత్ర

వర్ధమాన సమాజార్యర్యాన 2 తేది నెల్లూరు పురమందిరంలో శ్రీనాథ జయంతి జరిగింది. శ్రీనాథుని పల్నాటి వీరచరిత్రను గూర్చి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖాచార్యులు ప్రొఫెసర్ జి.వి. సుబ్రహ్మణ్యం విమర్శనాత్మకంగాను, విషయపూర్ణంగాను ప్రసంగించారు. సభ రక్తిగా రక్తికట్టింది. కొన్ని విశేషాలు ముచ్చటించుకునే ముందొక చిన్న మాట-

ఈ ఉపన్యాసాలన్నీ ఇట్లా గాలికి పోవలసిందేనా? పదిహేనేళ్లుగా శ్రీనాథ జయంతి జరుపుతున్నారు వై.వి. రెడ్డి గారు- తమకుమారు వర్ధిష్ణు పోలంరెడ్డి యశోధర జ్ఞాపకచిహ్నంగా అప్పుడైనా మానుకొంటారుగాని, శ్రీనాథారాధన మాత్రం విడవరాయన. ప్రాచీన సాహిత్యపోషణంటే అంత అభిమానం, ఆదరణ ఆయనకు. ఈ వృద్ధాప్యంలో కూడా ఎంతో ఓపికగా సాహిత్యసభలు ఏర్పాటుచేస్తూ, కవిపండితులను సత్కరిస్తూ, పోషిస్తూ, గ్రంథప్రచురణకు సహకరిస్తూ శ్రమిస్తున్నారు. ఆయన శ్రద్ధ వల్లనే శ్రీనాథ జయంతి అనుస్యూతంగా జరగడానికి కారణం. లేకపోతే, ఇతర జయంతుల మాదిరే ఇది ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోయుండేది. ఇకే ఈ పదిహేనేళ్ల శ్రీనాథ జయంతి ఉపన్యాసాలు కూడా అట్లాగే కాలప్రవాహంలో కలిసిపోతాయా అనే సందేహం ఉన్నప్పుడు కల్గుతుంది. కవిత్రయ జయంతుల ఉపన్యాసాలన్నీ సేకరించి 'కవిత్రయ కవితా వైజయంతి'గా ప్రచురించారు; అది కవిత్రయంపై ఒక ప్రామాణిక విమర్శనా గ్రంథంగా వుంది. అట్లాగే శ్రీనాథ జయంతి ఉపన్యాసాలను కూడా సేకరించి పుస్తకరూపంలో వెలువరిస్తే బాగుంటుంది. వై.వి. రెడ్డిగారూ! ఈ సూచనపట్ల ఇంత ఆలస్యం ఎందుకండీ?

ఇక శ్రీనాథ జయంతి సభావిశేషాలు- సాధారణంగా శ్రీనాథునిగూర్చి ప్రసంగించే

> నెల్లూరులో
> శ్రీనాథ జయంతి

వారు శృంగార నైషధాది కావ్యాలనే ఉదహరిస్తారు కానీ, పల్నాటి వీరచరిత్ర జోలికి పోరు ఎందువలనో తెలియదుగాని. ఒక కారణం- పల్నాటి వీరచరిత్ర కర్తృత్వం ఆసమ్మతమైనది కావచ్చు. ఏమైనా ప్రొఫెసర్ జి.వి. సుబ్రహ్మణ్యం గారు పల్నాటి వీరచరిత్రను గూర్చి సమగ్రంగా ప్రసంగించారు.

'దేశికవితలో పాడిన ఆంధ్రమహాభారతం పల్నాటి వీరచరిత్ర' అన్నారు సుబ్రహ్మణ్యంగారు. గొప్ప ప్రారంభమయింది. ఇతే ఉత్కంఠ కలిగించారు: సోదాహరణంగా నిరూపించారు. శ్రీనాథుడు తన చరమదశలో పల్నాటి వీరచరిత్ర రాశాడని; 'పాడుకొనుటకని ప్రజలు అడిగితే ఆ

—కొరకు 10 వ పేజీలో





చంద్ర చూర్ణము కడుపులో GAS ఎక్కువగా చేరుట వలన కలుగు అజీర్ణము, ఛాతీలో నొప్పి, గుండెమీద వత్తిడి, మలబద్ధకము, ఆకలి మందగించుట, పెప్టిక్ గ్యాస్ట్రిక్ వ్యాధులకు ఉత్తమ ఆయుర్వేద చికిత్స.

130 గ్రా. (10 రోజులకు) పాకెట్ రూ. 8/-
400 గ్రా. (30 రోజులకు) పాకెట్ రూ. 21/-

డిస్ట్రిబ్యూటర్స్ :
శ్రీరాం ఏజెన్సీస్
జవహర్‌పేట, కావలి

స్టాకిస్టు :
వివేకా మెడికల్స్
హాగలోట, నెల్లూరు.

నెల్లూరు, కావలిలోని అన్ని మందుల షాపులలో దొరుకును.


## • ఉత్తరక్రియలు •

తేది 1-10-82 శుక్రవారం ఉదయం 11 గంటలకు

నా కుమారుడు

కామిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

స్వర్గస్థులైనారు.

8-10-82 శుక్రవారము రాత్రికి నిలుపు

9-10-82 శనివారము ఎత్తుసేవ

అల్లీపురములో మా యింట జరుగును. కాన, తెలియజేయుచున్నది.

అల్లీపురము

ఇట్లు
కామిరెడ్డి రామిరెడ్డి

# 'ప్రజాశక్తి'కి సెన్సార్ సంకెళ్లు !

మాదాల రంగారావు నిర్మించిన 'ప్రజాశక్తి' చిత్రం కూడా మళ్ళీ సెన్సారు చిక్కుల్లో పడింది. చిత్రాన్ని ప్యానల్ సభ్యులు చూసి అనేక కట్స్ వేస్తే, రివైజింగ్ కమిటీ వారు 13 కట్స్ వేశారని తెలుస్తోంది.

'ప్రజాశక్తి' చిత్రంలో సత్యారాయి దాదాపు పోలిన వేషంతో ఒక పాత్ర ఉన్న దనీ, ఆ పాత్రను చాలా హీనంగా చూపించారని దాన్ని పూర్తిగా చిత్రంనుంచి తొలగించమని సెన్సారువారు చెప్పారని తెలిసింది. ఇటువంటి సన్నివేశాలన్నీ కలిసి చిత్రంలో దాదాపు రెండువేల అడుగుల మేరకు తీసివేయవలసివస్తుందట.

బ్రహ్మానందరావు

ప్రజాశక్తిలో ఒక వర్గం యొక్క మత సంబంధ భావాలను వ్యాఖ్యానించినందుకు సెన్సార్ సభ్యుల నాదన వచ్చింది. కట్ యివ్వక పోతే కోర్టుకెక్కుతానని నిర్మాత అంటున్నారట.

అల్లు రామలింగయ్య షష్టిపూర్తి

ప్రముఖ హాస్యనటుడు అల్లు రామలింగయ్య షష్టిపూర్తి అక్టోబరు 1వ తేదీ జరిగింది. మద్రాసులో ఎస్.ఐ.ఎ.ఎ. సభా మండపంలో వైభవంగా జరిగింది. అది వివాహంలాగే కళ్యాణవేడుకలా ఉంది. అల్లు దంపతులు తాళిబొట్టు ... మంత్రోచ్చారణతో మండపం మారుమ్రోగింది.

అక్కడనుంచి అల్లు రామలింగయ్య పెద్ద కుమారుడు, అల్లు అరవింద్ దంపతులను కళ్యాణమండపంలోకి తీసుకువచ్చారు.

'ఏకలవ్య'లో కృష్ణ శివతాండవం

ఎం.ఎస్. రెడ్డి నిర్మించిన 'ఏకలవ్య' చిత్రాన్ని చూశాను. ... కృష్ణ ... సినీ సంగీతం ...

ఏకలవ్యగా కృష్ణ ... చిత్రం ... శివతాండవం ...

తెలుగు చిత్రాల ... విజయారెడ్డి ... ఎస్.ఎస్. లాల్ ఫోటోగ్రఫీ చెప్పుకోదగింది.

... ఏకలవ్య పాత్ర ... దర్శకుడిని అభినందించాలి.

# బాపు 'కృష్ణావతారం': అదొక 'అవతారం'!

"కృష్ణావతారం" లాంటి వాసిరకం చిత్రం నిర్మించినందుకు బాపు మీద నాకేమీ కోపంలేదు. అంతకంటే గొప్ప చిత్రం ఆయన్నుంచి ఆశించడంలేదు గనుక! 'సాక్షి' మొదలు ఒక్కొక్కమెట్టూ దిగుతూ, ఆగుతూ, దిగుతూ, 'కృష్ణావ

చిత్రసమీక్ష

తారం' చేరుకున్నాడు బాపు.

బాపు చిత్రాల్లో ఏ పాటి కథ ఉన్నా, ... 'తెలుగుతనం' మైనా ఉండేది - అదే తెలుగుతనం ... 'కృష్ణావతారం' లో అది లేకపోవడమే కాకుండా, ... వ్యాపార ... యథాతథంగా దించివేసేటికి, ... వేస్తుంది.

... లాయరు తన భార్య ... తర్వాత ఆమె ... సింగపూర్ కోటీశ్వరుడి ... ఆ సింగపూర్ ... లాయరు అదే ... కృష్ణ అనే 'హీరో' ... మార్తారు. ఆమెకు అన్యాయం చేసిందెవర ... తన యిల్లు వాకిలీ, ... ఆమె మాత్రం తనకు కడుపుచేసిందెవరో ఎవరో చెప్పనా నోరువిప్పి చెప్పకుండి.

దీనికి ఆమె ప్రవేశిస్తుంది. అప్పటికి రహస్యం విప్పిచెప్పదు. ఈలోగా కృష్ణ ... చేరుకుంటూ, ... అడుగుతుంటూ, ... ప్రియురాలి ... కారకుడెవరో ... లాయర్ ... కడుపుచేసిన ... సమస్య ... తీరడంతో కథ సుఖాంతమౌతుంది.

... ప్రేక్షకులు ... హీరో 'శాంతి' ...

కాదు: గొప్పింటి పెకలివృత్తాల ఆరా తీయడానికి మాత్రమే పని తెలిసిపోయింది! 'బామా ఒకరి' అని నోరుతెరిచి అడిగిన పనిపిల్లను కసిరికొట్టిన 'మంత్రియాలా వరదారాయుడి'కి తగినట్టే ప్రవర్తించిన హీరో, తర్వాత కూడా అటువంటి 'హీరోచిత' కార్యాలు చాలా చేయబోతాడనే ధ్వని ఆ ఘట్టంతోనే ఆగిపోయాయి. గొప్పింటి అమ్మాయికి కడుపుచేసిన ధీరుడెవరో

—మిగత 10 పేజీలో

## ప్రశ్నలు-జవాబులు

జలదంకి వెంకటరమణయ్య
తడకలూరు

ఎన్.టి.ఆర్. నటించిన బ్రహ్మంగారి జీవితచరిత్ర విడుదలెప్పుడు? దర్శకుడెవరు?

• ఆ చిత్రానికి ఎన్.టి.ఆర్. దర్శకుడు. సెన్సారు గుప్పెట్లో చిక్కుకుంది. దీని మీద నిర్మాత మద్రాసు హైకోర్టులో దావా వేశారు. ఫలితం తెలియలేదు.

అల్లం రమణయ్య - కాలిరెడ్డిపాలెం

దర్శకుడు దాసరి, మాదాల రంగారావు చిత్రాలకు దర్శకత్వం వహించలేదేమి?

• మాదాల రంగారావుకు మరొక దర్శకుడెందుకు?

ఎస్. కె. మునీర్‌బాషా నెల్లూరు

ఈ చరిత్ర ఏ సిరాతో.... మీద మీ అభిప్రాయం?

• ఆ చిత్రం చూసినవారికి అర్థం పట్టింది. విద్యార్థి సమస్యను తీసుకున్న దర్శకుడు దాని కారణాలను కూడా తెలుసుకుని పరిష్కారం చూపితే బాగుండేది! పూర్తి కమర్షియల్ చిత్రంగా తయారైంది!

—మిగత 11 వ పేజీలో




